# పాణి పెళ్ళి

### సింగస్వామి భక్తవత్సలం



ఆఫీసుకెళ్తానే 'షా', ''హలో! గుడ్‌మార్నింగ్''
అని షేక్‌హాండ్‌చేసి, ''కాఫీ ఇప్పించాలి'' అన్నాడు. వీళ్ళందరికి ఇదొక పెద్ద దురలవాటై పోయింది. ఉత్తరాలబోర్డులోవున్న జాబులుతెచ్చి, ''జాబొచ్చింది, కాఫీ ఇప్పించ''మంటారు. కాఫీ ఇస్తేనేగాని, ఉత్తరమివ్వరు. కాంటీనుకు తీసికెళ్ళి కాఫీ ఇప్పించి ఉత్తరం తీసుకున్నాను. కాఫీ 'వర్తే' అనిపించింది. వచ్చింది 'పాణి' వివాహానికి ఆహ్వానపత్రిక. ఆహ్వానపత్రికయినా బుక్‌పోస్టులోరాక,మూసిన కవరులో వచ్చింది. కారణం పత్రికతోపాటు పాణి—ఉత్తరం కూడ వ్రాశాడు.

'ప్రియమైన రఘూ,


నెలరోజులముందు పట్నంవచ్చి నిన్ను కలుసుకున్నప్పుడు కూడ పెళ్ళి త్వరలో వుండవచ్చని మాట మాత్రమయినా మన మనుకోకపోవడంవల్ల, పత్రిక చూసి మువ్వాశ్చర్యపోతావని నాకు తెలుసు. ఇక్కడకు వచ్చిన వెంటనే అన్నీ అనుకోకుండా జరిగిపోయ్యాయి. పెళ్ళి నిశ్చయమయిపోయింది. అమ్మాయిని నీకు చూపకుండానే పెళ్ళి నిశ్చయించుకున్నందుకు నీవు బాధపడ్తావు. కాని, రఘూ అమ్మాయిని చూసివుంటే చేసేసుకొమ్మని నీవూ అనేవాడివే. పెళ్ళి మావూర్లోనూకాదు, పెళ్ళికూతురు వూళ్ళోనూ కాదు. 'తంగెడంచ' అనే గ్రామం ఇక్కడికి దగ్గర్లోనే వుంది. అక్కడ దేవాలయంలో పెళ్ళి. పెళ్ళినాటికి కనీస మొకవారంరోజుల ముందయినా బయల్దేరివస్తే, పెళ్ళినాటికి అందరంకలసి ఇక్కణ్ణించి తంగెడంచ కెళ్దాము. ఇదంతా వ్రాయకున్నా నీవు నా పెళ్ళి కొస్తావని నాకు తెలుసు.

ఇట్లు

నీ, రఘు.'

ఇదీ ఉత్తరం.

నాకు ప్రపంచంలో అందరికన్నా ముఖ్యమయిన వ్యక్తి పాణి. పాణిపెళ్ళికి వెళ్ళకుండా వుండడమనేది అసలు వీల్లేదు. కాబట్టే ఇన్స్పెక్షన్ రోజులయినా వారంరోజులకు శలవుచీటీ సమర్పించుకున్నాను. ఆఫీసరుగారి గదిలోనుండి దరఖాస్తు బయటికి రాగానే చూద్దునుగదా, స్నేహితునిపెళ్ళి అన్నచోట, వారంరోజులు అన్నచోట ఎర్రని సున్నలు చుట్టబడి వున్నాయి. అదే ఎర్రసిరాతో మూడురోజులుమాత్రం



మంజూరు అని కూడా క్రిందే వ్రాసివుంది. 'పాత నా స్నేహితుడు' అన్న వాక్యంలో 'స్నేహితుడు' అన్న పదానికి నా నిఘంటువులో ఎంత అర్థముందో అంతా మా ఆఫీసరుగారికి తెలిసివుంటే ఒకనెల శలవు మంజూరు చేసేవాడేమో. కాని ప్రపంచంలో ఎవరెవరికి, వాళ్ళవాళ్ళ నిఘంటువు లుంటాయి కాని ప్రతివాళ్ళు మన నిఘంటువునుచూసి అర్థాలు తెలుసుకోరు కదా.

ఈమూడురోజుల కాలాన్ని ప్రయాణము, పెళ్ళి అన్న రెండు పనులతో ఏవిధంగా భాగించినా, పెళ్ళి ముందే పాణిపూరు చేరడానికి శేషం సున్నామాత్రమే మిగుల్తూంది. కాబట్టి విధి బలీయమనుకొని పెళ్ళినాటికి ముందురోజు చిన్నగా తంగెడంచకే ప్రయత్నం చేసి రవలసొచ్చింది.

కర్నూలు చేరేసరికి సాయంత్రం సరిగా అయిదు గంటలయింది. బస్టాండు చేరగానే, పాకాటప్పన్నీ ఆహ్వానిస్తున్నట్టే కన్పిస్తున్నాయి. ఫలహారంమాట తర్వాత సావధానంగా చూడవచ్చు. ముందు తంగె డంచకు బస్సులు, వాటి పరిస్థితులు ఏవిధంగా వున్నాయో విచారించడం మంచిదని నిర్ణయించు కున్నాను.

చెయ్యెత్తి బస్టాండులోవున్న ఒకానొక బస్సును చూపి, "అయిదు నిమిషాల్లో అది కదుల్తుంది. దానితర్వాత రేప్రొద్దున ఏడుగంటలకు మొదటి బస్సు. తంగెడంచకు ఇవ్వాళ్టికి ఇదే లాస్టు బస్సు. దీనితర్వాత ఇక కటువైపుకు బస్సు ల్లేవు. ఇది సాయంత్రం ఏడుగంటలకు తంగెడంచ చేరగలదు" అని వివరించాడు అడగ్గానే అక్కడేవున్న ఒక పెద్ద మనిషి.

కర్నూల్లో సావధానంగా టిఫిను చేయవచ్చుని, దారిలో రైల్వే రెస్టారెంటు లన్నింటినీ ఉపేక్షించిన నా మనస్సును మనసులోనే తిట్టుకుంటూ, బస్సులో వెళ్ళి కూర్చున్నాను.

పగలంతా ఎండవేడికి ఉడికిపోయిందేమో నా శరీరం, చీకటిపడుతున్న ఆ చల్లనివేళలో పైరుదావాల్లో మెలికలుతిరిగిన ఆ రోడ్డువెంట పరుగెడుతున్న బస్సుప్రయాణం ఎంతో హాయిగా వుంది. గొర్రెలకాపర్లు ఇంటికి తోలుకపోతున్నప్పుడు, గొర్రెలు చేసే వింత వింత శబ్దాలు, కీచు రాళ్ళమోత ఎక్కడో విన్పిస్తున్నాయి. బస్సుప్రయాణం అంత ఆనందంగా ఉందనిపించడానికి కారణం చల్లని పిల్లతెమ్మెరలు మాత్రమే కాదేమో. నా కెదురు సీట్లో ఒంటరిగా కూర్చొని పైరుదావాల్లోకి, అప్పుడప్పుడే మెరుస్తున్న చుక్కలవైపు, కొడవలి ఆకారంలోవున్న చంద్రునికేసి చూస్తున్న అమ్మాయి కూడ కారణమనుకుంటాను.

ఆ అమ్మాయి అందచందాలు వర్ణించాలంటే బంగారుఛాయ, సన్నని నడుమూ అంటూ ప్రారంభించుకపోవాలనుకుంటాను. కాని, అంత వివరంగా వర్ణించడం అనవసరం. ఆ అమ్మాయి చాలా అందమైంది.

అమ్మాయివైపు చూడ్డం ఆట్టే అలవాటు లేదనుకునేవాణ్ణి అంతవరకు. కాని, ఆదినం ఎందుకో గాలికి ఎగిరిపడుతూన్న ఆ అమ్మాయి ముంగురుల పైనుండి తిరిగి రామని నా చూపులు తిరుగుబాటు చేశాయి.

నందికొట్కూరులో బస్సాగింది. ఆకలితో అవురుమంటూన్న నా కడుపుకు సమాధానం చెప్పడానికి అవకాశ ముంటుందనుకున్నాను. 'కాఫీతాగి రావడానికి టైముంటుందా' అన్న నా ప్రశ్నకు, "లేదుసార్. బండి కదుల్తూంది" అన్న కండక్టరు జవాబు, బస్సులోనుండే మల్లెపూలు కొంటున్న ఆ అమ్మాయికూడా వినిందనుకుంటాను.

ఏడు గంటలకు తంగెడంచలో ఆగింది బస్సు. నాతోపాటు అయిదుమందిని అక్కడే వదలి తన దారిన కదిలిపోయింది. ఆ అయిదుమందిలో ఆ అమ్మాయి కూడా వుంది.

వెన్నెల్లో అల్లంతదూరాన దేవాలయ గోపురం కన్పిస్తూంది. సన్నాయి, మద్దెలమోతలు దూరంగా విన్పిస్తున్నాయి. రోడ్డుకు కొంతదూరంలోనే ఒక



## పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవుచున్నది, మీ పరిపూర్ణమైన చర్యనుగురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పువ్వుపేరున్నూ, మీరు వ్రాయు తేది, వేళ వివరములున్నూ, మీ పరిపూర్ణమైన చిరునామా యున్ను వెంటనే వ్రాసి పంపండి.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీలగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయముకలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రమే వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవయినా వున్న యెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైనపంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

**Pt. Dev Dutt Shastri, Raj Jyothishi (W. P.) JULLUNDUR CITY.**


# పాకీ పెళ్ళి

చెరువుంది. వంగిపోయిన ఒక కానుగచెట్టుకొమ్మ చిటారు రెమ్మలు చెరువునీటిలో మునిగివున్నాయి. పట్నంలో క్రిక్కిరిసిన ఆ వాతావరణంనుండి రావడం వల్లేమో ఆ ప్రశాంత వాతావరణం ఎంతో మనోహరంగావుంది.

ప్రకృతిసౌందర్యం మాట యెలావున్నా, అప్పటి నా పరిస్థితిమాత్రం ఏమంత ఉత్సాహకరంగాలేదు. నాతోపాటు బస్సుదిగిన అయిదుమందిలో అందరినీ 'బాబాయి' అనో, 'మావయ్యా' అనో పలకరిస్తూ పెళ్ళికి సంబంధించినవాళ్ళే ననుకుంటాను ఎవరో తీసికెళ్తూనే వున్నారు.

"ప్రొద్దున్నుండి ప్రతిబండిలో దిగుతావనే చూస్తున్నాను. ఇంత ఆలస్యమయిందేమే" అందొక ముత్తయిదువ.

"పిలుపల్లే దత్తయ్యా"

ఎవరైనా పిలిచారా అని చుట్టూ కలయజూశాను. తత్వం పాడుకుంటున్న బిచ్చగాడుతప్ప సంగీతసాధన చేస్తున్న వాళ్ళింకెవ్వరూ నా కాప్రాంతాల్లో కనిపించలేదు. కనుకే, అది ఆ అమ్మాయి ఇచ్చిన సమాధానమని నిర్ణయించాలి సొచ్చింది. సరి, ఆ అమ్మాయి కూడా ఎవరో తటస్థపడ్డారు. వంటరిగాణ్ణిగా వుండి పోవలసొచ్చింది నే నొకణ్ణే. కడుపులో ఆకలి దహించేస్తోంది. పాణి కుటుంబంతో నా కెరుకవున్న వ్యక్తుల్లో ఎవ్వరూ ఇంకా ఈ తంగెడంచ చేరిఉండకపోతే, నే నెవరిదగ్గరికి ఏమని పోవడమన్నది సమస్యగా కన్పించింది. 'హోటల్' అన్న పదం ఆ గ్రామానికి క్రొత్త అన్న విషయం పరిసరాలే చాటుతున్నాయి.

'పెళ్లికేకదండీ?'

తిరిగి చూద్దునుకదా అడుగుతున్నది నన్నే పద్నాలుగేళ్లపాటి అబ్బాయి.

"అవును. నీ పేరేమిటి?" అన్నాను.

"జనార్దన్."

"ఆపద్బాంధవ" అన్నట్టు విన్పించింది నాకు. ఆపదలో దింపబోయేది ఆ అబ్బాయేనని నా కప్పుడేం తెలుసు.

"వెళ్దాం పదండి" అన్నాడు మళ్లీ ఆ అబ్బాయే

ముంగిట పందిట్లోనే యెదురయ్యాడు ఇంకో అనాదరక్షకుడు. నలభయ్యోపడిలోపడ్డ పెద్దమనిషి ఆయన.

"నా మిత్రుడు పట్నంనుండి వస్తాడు గమనించి ఉండండని' అబ్బాయి పదేపదే అన్నాడు. నేనూ ఎదురు చూస్తూనేవున్నాను. రండి. ఇంత ముందుగా రావడానికి పిలుపల్లేదా. అయినా చాలా అలసిపోయిఉంటారు స్నానం చేయండి" అంటూ ఏకధాటీగా మాటాడేశా రాయన.


నా చేతిలోవున్న సూట్‌కేస్ తీసుకొని ఏదో లోపగదిలోకి అంతర్ధానమయిన జనార్దనుడు ఇంతలో తిరిగివచ్చి, నన్ను స్నానాలగదిలోకి తీసికెళ్లాడు. గదిలో వెలుగుతున్నది హరికేన్ దీపమే అయినా, ఘుమఘుమలాడుతున్న క్రొత్త సింథాల్ సబ్బు, ఇస్త్రీ





కుటుంబం అంతటికీ ఉపకరించే సముచితమైన సబ్బు

## మార్గో సబ్బు



అతి నాజూకుగా, రమ్యమైన వాసనలీనే ఈ సబ్బు స్త్రీలకు, పిల్లలకు అతి మృదువుగా వుండే చర్మాన్ని పరిపోషించడంలో సాటిలేనిది. శుద్ధిచేసిన వేపనూనెతో తయారుచేసి, సుగంధ పరిమళాలతో మేళవించబడిన ఈసబ్బు చర్మవ్యాధు లన్నింటినీ నివారించి, శరీరానికి వన్నె యివ్వడంలో ప్రసిద్ధికెక్కినది.

ది కలకత్తా కెమికల్ కంపెనీ లిమిటెడ్, కలకత్తా-29

దక్షిణ ఇండియా ఆఫీసు: 5/149, బ్రాడ్వే, మద్రాసు-1.

మదతతీయని టర్కిష్ టవలు, కాగిన వేడినీళ్లు, లోటులేని సత్కారాన్నే చాటుతున్నాయి.

వరండాలో ఒకవైపు వేసివున్న ఒకానొక పరుపు పైన మేను వాలుస్తూనే బడలికంతా ఒక్కసారి తీరిపోతున్నట్లనిపించింది. ప్రక్కనే ఒక పరుపుపైన ఆశీనులయ్యారు అనాదరక్షకులవారు. (పరంధామయ్య గారని ఇకముందు వ్యవహరిస్తాను.)

"పెళ్ళివిషయం కదండీ, వంటా వ్యవహారమూ మామూలుగా కొంత ఆలశ్యమే అవుతుంది. ఒక గంట మీరు విశ్రాంతి తీసుకుంటే, భోజనాలకు ర్చుందాం" అన్నారు పరంధామయ్యగారు.

కాస్త కాఫీ అన్నా లేకుండా, ఇంకా ఒక గంట బ్రతగ్గలవా అనిపించింది.

'బాబాయ్'

మళ్లీ అదే వీణానాదం. ఏమూలనుండో విని పించింది.

"వస్తున్నా" అంటూ వెళ్ళారు పరంధామయ్య గారు.

మరచెంబునిండా కాఫీ, ఒక వెండిగ్లాసుతో తిరిగి వచ్చారు.

"భోజనానికి ఆలశ్యమవ్వచ్చుని కాఫీ చేశారు తాగుంది" అంటూ కాఫీ అందించా రాయన.

నందికొట్కూరు బస్టాండులో కాఫీకొరకు నా తాపత్రయాన్ని ఈవిడగారు దయతోనే గమనించి నట్టున్నారు. ఏమయితేనేమి కాఫీ సేవిస్తూనే కాస్త మాట పెగిలిరావడం మొదలయింది.

"పిల్లింకా రాలేదా" అన్నాను.

"మీకు తెలీందేముంది. రివాజుప్రకారం ఎద్దు బళ్లల్లో రావలసిందేనాయె. ఆరుగంటలకే బయ ల్దేరివుంటారు. బాగా ఆలశ్యమవుతుంది రావడానికి. పన్నెండు కావచ్చేమో. మీరు భోంచేసి విశ్రాంతి తీసుకుందురుగాని. ఈ సందడి అంతా లేకుండా. మీ కా యెదురుగావున్న విడిదిగదిలో పడక వేయిస్తాను. తెల్లవారి కలుసుకోవచ్చు మీ మిత్రుణ్ణి" అన్నారు పరంధామయ్యగారు.

రాష్ట్రరాజకీయాలు, పంచాయతీ యెలక్షను లు తదితర విషయాలమీద ఉపన్యాసలిస్తూంటే మంత్రిపదవికాకపోయినా కనీసం ఎమ్మెల్యే అయినా ఎప్పుడో చేసే వుంటారనిపిస్తుంది పరంధామయ్య గారు.

సుష్టుగా భోంచేసి, తాంబూలచర్వణానికి కూర్చున్నాము. ఇంతసేపూ పందిట్లోనే, ప్రక్క గదుల్లోనో ఎక్కడో అక్కడ అప్పుడప్పుడూ ఆ వీణతంత్రులు మ్రోగుతూవుండడం గమనిస్తూనే ఉన్నాను.

చిట్టచివరి ఆకుకు సున్నం వ్రాసుకుంటూవుండగా యెక్కడో మృదంగం సన్నాయిలకు సంబంధించిన శబ్దాలు లీలగా వస్తున్నట్టు వినిపించింది.

"వస్తున్నట్టున్నారుకదండీ" అన్నాను.

"అవి ఇటువైపునుండి వస్తున్న మేళాలు. కదు మూరువాళ్ల దేవరిదో ఇంకో పెళ్ళికూడా ఇక్కడే వుంది రేపు. అయినా వాళ్ల ముహూర్తం తెల్లవారి ఆరుకే ననుకుంటా" అని శలవిచ్చారు పరంధామయ్యగారు.


## చిన్నపిల్లల ప్రశ్నోత్తరాలు


1. చరిత్రలో ఎవరు "మైసూరు పులి" అని పిలువబడుతారు?
2. ఏది శ్రేష్ఠమైన సూపర్ బటర్ స్కాచ్?

నైజామ్ సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్,
హైదరాబాదు (ఎ.పి.)

NSZ-1313 TG

క్రొత్త పెద్ద డబ్బా
# కోల్గేట్ బేబీ పౌడరు

ఎక్కువ పౌడరు...
ఎక్కువ పొదుపు...
సులభంగా పెట్టగల
క్రొత్త మూత!




పసిపాప యొక్క
లేత చర్మమునకు
ఉపశమనము కలిగించును!

# పారిపోయిన పెళ్ళి

పెళ్ళిపందిరి, విడిది, పరువూ అంతా నా చుట్టూ గిరగిరా తిరగడం ప్రారంభించాయి.

ఇంకొక పెళ్ళి, కడుమూరువాళ్ళది. ముహూర్తం ఆరుగంటలకు.

హే భగవాన్! అయితే తప్పు గుడారంలోవచ్చి పడ్డానన్నమాట. నా మజిలీ ఇది కాదు.

ఇప్పు డేవిటి కర్తవ్యం. జనార్దనుడు బస్టాండులో వివరాలడిగి తీసుకొస్తున్నాడని పరంధామయ్యగారు తలపోసి ఉండవచ్చు. వట్టి అర్భకుడు. వాడి కెక్కడిది అంత తెలివి. ఎవరితెలివి ఎంతయినప్పటికీ, ఇప్పు డసలు కర్తవ్యమేమిటి.

ఇంత అతిథి సత్కారాలుపొంది, ఇప్పుడు 'నేను ఈ పెళ్ళికి రాలేదు' అని చెప్పి పక్కవిడిదికి వెళ్ళిపోవడమా. అబ్బో! అది సాధ్యంకాదు.

ఇప్పు డిక్కడికి ఈ అసలు అతిథి వూడిపడితే నా గతేమికాను. సినిమాలో నాయకుని వేషధారియై, నాయకి పడకగదిలోకిపోయిన దుష్టుడు కిటికీ చువ్వలగుండా అసలునాయకుని రాక గమనించినట్లుంది నా పరిస్థితి. తంగెడంచకు కర్నూలునుండి ఇక బస్సులేవన్నవిషయం గుర్తుకొచ్చి, అట్టి ప్రమాద మిప్పుడిప్పుడే వుండబోదని సమాధానపడ్డాను.

ఈ మిధ్య సత్యాలమధ్య అప్పుడే కళ్ళు తెరచి దారికానని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్న నన్ను చూసి, "నిద్ర వస్తున్నట్టుంది, ఇక మీరు వెళ్ళి విశ్రమించండి. నాకూ బోలెడన్ని పనులున్నాయి. ప్రొద్దున్నే మాటాడుకోవచ్చుని" పరంధామయ్యగారు నిష్క్రమించారు.

కాసేపు తీరిగ్గా ఆలోచించి, మొదట ఇక్కణ్నుంచి పారిపోవడమే తక్షణ కర్తవ్యమని నిర్ణయించుకున్నాను.

నేను పారిపోయింది గమనిస్తానే, అసలు అతిథి వస్తానే, ఆ అమ్మాయిగాని, పరంధామయ్యగారుగాని, నన్నుగూర్చి ఏమనుకుంటారో? ఏది ఏమయినా పారిపోయి పాణిదగ్గరపడ్డం మొదటి పని, కాబట్టి అదే చేయడానికి నిర్ణయించుకున్నాను.

"జనార్దన్" అన్నాను.

"జానీ! ఆయన పిలుస్తున్నారు" తగ్గుస్థాయిలో అదే వీణానాదం యెక్కడో వినిపించింది. కాసేపటికి అక్కడకు వచ్చాడు.

"ఎక్కడున్నావు. కనిపించన లేదబ్బాయి. భోం చేశావా?"

ఏదో జవాబిచ్చాడు.

"అయితే ఆ కడుమూరువాళ్ళ పెళ్ళికూడా రేపేనన్నమాట. వాళ్ల విడిది యెక్కడో!" అన్నాను. ఏదో లోపాయికారిగా అడిగినట్లు.

"ఈ వెనకే, ఇలా ప్రక్కనుండి వెళ్తే వస్తుంది"

"ఆ! పోనీలే. అన్నట్లు నా సూటుకేసెక్కడ పెట్టావు. ప్రొద్దున్నే గుడ్డలు తీసుకోవడానికి."

"ఈ ప్రక్కగదిలో" అన్నా డొక గది చూపుతూ.

ఆరాట తీయడమయింది. ఇక వీణ్ణీక్కణ్నుండి పంపడం ముఖ్యం.

"సరే ఇక వెళ్ళబ్బాయి. ఏమన్నా పనులుండవచ్చు."

'నాకేం పనులండీ' చాపమీద కూర్చుంటూ అన్నాడు.

దీర్ఘంగా ఆలోచించి, "జనార్దన్, కాస్త సిగరెట్లు తెచ్చిపెట్టగలవా" అన్నాను అలవాటు లేకున్నా.

"ఓ ప్రక్కవీధిలో కొట్టుంది" అని పరుగు తీశాడు.

ఎవరూ చూడ్డంలేదు. దీపముండగానే ఇల్లు సద్దుకోమన్నారు. సరాసరి ఆ చీకటిగదిలో కెళ్ళాను. చీకట్లోనే తడుముకుంటూ, లెదరు సూటుకేసందుకున్నాను.

ఆ చీకట్లోనే ఎక్కడో ఒకమూల గాజులు ఘల్లుమన్నాయి. నా గుండె ఆగినంతపనయింది. రోటియందు తలదూర్చి, రోకటిపోటునకు వెరువ కూడదనే నిర్ణయించుకున్నాను.

తిన్నగా పందిరి బయటకొచ్చి ప్రక్కగుండా వెనకవైపు విడిదికేసి వెళ్ళాను. చీకటిలోనుండి రెండు అందమయిన కళ్ళు నన్ను గుచ్చి చూస్తున్నట్లేవుంది నాకు.

మిత్రబృందం మధ్యన ఆసీనుడై వున్నాడు పాణి.

"ఇట్లా చేస్తావనుకోలేదురా రఘూ. ఇదేం పనిరా. మూడుతోజులముందయినా రాలేకపోయావా" అంటూ ప్రారంభించి ఏదేదో మాటాడేస్తున్నాడు పాణి. నేనింకా నార్మల్సీ అందుకోలేదు.

సన్నాయి వాయిద్యాల సందడిలో అయిదుకే నిద్ర లేచాను. పాణిని పెళ్ళికొడుకును చేస్తున్నారు. నేనూ స్నానంచేసి, బట్టలు మార్చుకుందామని సూటుకేసు తెరిచాను.

చీరలు, రవికెలు.

"హే భగవాన్! ఏమిటీ పరీక్ష. ఈ భక్తునికి ఇంకా మోక్షంలేదా. ఎందుకీ విషమపరీక్ష. రక్షించవా. ఆపద్బాంధవా!

ప్రక్కన పిట్టగోడవతల మాటలు వినిపిస్తున్నాయి.

"ఏమే ఇంకా ఇక్కడున్నావు. స్నానంచేసి, బట్టలు మార్చుకోరాదూ."

"బట్టలేవత్తయ్యా" అదే వీణానాదం

"బట్టలేకపోవడమేమిటే. ఉండు నా వీలొకటి చూసి తెచ్చిస్తాను" సమాధానం.

ఒక్క ఉదుటున సూట్‌కేస్‌తో పరుగిడి, పిట్టగోడమీదుగా ఉంచాను. అందమైన రెండు చేతులు సూట్‌కేసు నందుకున్నాయి.

కాసేపట్లో ఆ రెండుచేతులే మరియొక సూట్‌కేసు నందిచ్చాయి.

వచ్చి సూట్‌కేసు తెరిచిచూద్దునుగదా, పాణికి కానుకకొరకు తెచ్చిన రిస్టువాచిపెట్టెలో వాచి ప్రక్కనే ఒక చిన్న కాగితంపైన

'ఆతిథ్యంపొంది చెప్పకుండా పారిపోయినందుకు మీరు దగాకోర్లని అనుకోవడంలేదు కాని నిర్భయులనుకుంటున్నాను. మధవకండి

వీణ

అన్న అక్షరాలు ముద్దుగా వ్రాయబడి వున్నాయి. ★


## క్యాలెండర్లు

నాణ్యమైన ఫోటో ఆఫ్‌సెట్ క్యాలండర్లను మమ్ము సంప్రదించండి. క్యాలండరు బొమ్మలను క్యాలెండరు మాన్యుఫ్యాక్చరర్లకు, ప్రింటర్లకు ప్రత్యేక ధరలకు సప్లయి చేయుదుము.

మంచికమీషను పెపని చేయుటకు సమర్థులైన ఏజంట్లు కావలెను. వ్రాయండి.

ELITE CALENDAR Co., P. B. 1927, MADRAS-1

## డాక్టర్ వృత్తి చేయండి!



ఇంటిలో విరామ కాలంలో పోస్టల్ ట్యూషన్ ద్వారా హోమియోపతి చదివి, గవర్నమెంటు రిజిష్టర్డు కాలేజిద్వారా డిప్లొమా పొందండి.

ప్రాస్పెక్టస్ ఉచితం వెంట నే వ్రాయండి.

INDIAN HOMOEOPATHIC COLLEGE (APM), JULLUNDUR CITY



పెప్స్ లోక ప్రసిద్ధయిన గొంతు మరియు గుండె బిళ్లలతో రొమ్ము పడిశెము త్వరితంగా నివారించ బడినది

గొంతు నొప్పి, రొమ్ము పడిశెము దగ్గులు, ఆలుబిలు, గొంతు మరియు గుండె బిళ్లలైన పెప్స్‌తో త్వరితంగా నివారణ యగును. పెప్స్‌ను చప్పరించి, నొప్పిని నివారించి క్రిములను నిర్మూలించే చర్యను జరుపునట్టి... అందరికమనకర ఆవిరులను ఆస్వాదించండి.



పెప్స్ గొంతు మరియు గుండె బిళ్లలు

మందుల వ్యాపారు లందరి వద్దనూ దొరకును

సి. ఇ. ఫుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లి.

FPY-56-TEL

సోల్ ఏజంట్లు. దాదా & కంపెనీ 88, నైనప్పనాయక వీధి, మద్రాసు-1